# శారదా అశోకవర్ధన్

అతణ్ణి చూసిన ఆమె కొయ్యబారి
యింది. కనురెప్పలు మూతప
కుండా అతణ్ణే చూస్తున్నాయి. పెరిగిన గడ్డ
గుంతలుపడ్డ కళ్లు, కళ్లకింద నల్లని చారల
మాసిన బట్టలూ, గతుకులుపడ్డ సూటుకేసు చే
లోపట్టుకుని గడపలో కాలుపెడుతున్న అత
చూస్తూవుంటే గుండెదడదడా కొట్టుకుంది.

అతనితో కాపురం చేసిన మూడుసంవ
రాల గుర్తులూ కళ్ళముందు మెదిలాయి.

ఆ యిల్లు దేవాలయమనుకుంది కుడికా
మోపుతున్నప్పుడు. అందులోని మూర్తి త
ప్రేమ సామ్రాజ్యాన్నికి చక్రవర్తి అనుకుం
తన సంతోషం, తనదుఃఖం, తనకష్టం, తనసుఖ
సర్వం అతడే అనుకుంది. తన తనువూ త
మనసూ అతనికే అంకితం అనుకుంది. అగ్ని
సాక్షిగా తాళికట్టి మూడుముళ్లు బంధంతో, ఏ
డుగుల సంబంధంతో తనమీద సర్వాధికారాల
సంపాదించిన ఆదేముడివొడిలో ఒరిగిపోయిఅ
డికౌగిట్లో కరిగిపోవడమే తనజీవిత పరమార్థ
అనుకుంది. అతడు అనురాగ్!

ఆమె కీర్తన!

వారిజీవితం కీర్తనలాగా అనురాగమాలి
లాగా సాగిపోతుందని మురిసిపోయింది. మధ
రాతి మధురమైన ఊహలతో, కనునిండుగా పండ
తున్న కలలతో కొత్తకాపురంలోకి కాలుపెట్టిం
కీర్తన!

ధర్మారావుగారి ఏకైక సంతానం కీర్తన! ఎన్నో
దానధర్మాల ఫలితం. ఎన్నో వ్రతాలూ పూజలు జ
పిన ఫలం కీర్తన. అని మురిసిపోయేవారు ధర్మా
రావుగారు. పెద్దగా ఆస్థిపాస్తులు లేకపోయిన
ఉన్నదేదో కన్యాదాన సమయంలో అల్లుడిగారి
కట్నంగా సమర్పించి కాళ్లుకడిగేడు పెద్దల
మక్షంలో.

వారాలబ్బాయిగా తిరుగుతూ, కడుపుకట్టు
కుని కష్టపడి ఇంజనీరైన అనురాగ్ కష్టసుఖాలు
తెలిసినవాడని చెప్పి, ముందూ వెనకా ఆలోచిం
చకుండా కీర్తననిచ్చి పెళ్లిచేశారు. ఎవరూ లేని
వాడు కనుక ఇల్లరికం వుంటాడేమోనని ఆశ
పడ్డారుకూడా.

పస్తులున్న వాడికి పంచభక్ష్య పరా
న్నంతో భోజనంపెడితే ఆబగా తిన్నట్టు
సారిగా డబ్బులు చేతిలో పడేసరికి అను గ్‌కి
అన్నిషోకులూ అలవాటయ్యాయి. స్టారుహో
అమ్మాయిలతో జోరుగా షికార్లూ, డబ్బుతో
కొనుక్కోవచ్చుననేభావం అతనిలో నాటు
యింది. లంచాలనిచ్చి మంచి ఉద్యోగం
చుకున్నాడు. దాంతో పలుకుబడీ పెరిగింది
కింద చెయ్యిపెట్టి చేతులునింపుకోవడం.
కున్నచేతులతో జల్సాచేసుకోవడం,
అబ్బేయి! ధర్మారావుగారి ఆవేదన గండె
కుపోయింది. బాధ అతనిహృదయాన్ని
సింది. భరించలేని ధర్మారావుగారు భుమి
సెలవుతీసుకుని దివికివెళ్లిపోయారు.
నేనెందుకూ? అన్నట్టువారి ధర్మపత్ని అత
గుజాడల్లోనే వెళ్లింది. అనురాగ్‌కి ఆకాస్త
కూడా తొలగిపోయింది. దురుసుదనం దు
పెచ్చేగిపోయింది. కీర్తన మీద ఆడదడపా
చేసుకుంటున్నాడు. కీర్తన పెదవి విప్పలేదు
కొండునెలలు నిండని పాప పల్లవికోసం.
లను నిలుపుకుంటూ వొచ్చింది. కానీ పట్టప
తనింటికే. అడ్డమైనవాళ్లు అతనికోసం వొచ్చి
కళ్లెదుటే, తన బెడ్‌రూంలో...ఛ! ఆ అమానుష
భరించలేకపోయింది! ఎదురుతిరిగింది.
రణి. ఆ ప్రవర్తనా మార్చుకోలేకపోతే విడా
స్తానంది. అనురాగ్ కోపంతో ఉడికిపోయా
ఆడది! అందులోనూ పెళ్లాం! నోరుమూసు
పడుండవలసిందిపోయి, ఇలా ఎదురుతిర
అవమానంగాభావించాడు. అదివరకే వున్న
మసంబంధాన్ని క్రమబద్ధంచేస్తూ వంటమ
శేషమాంబతో ఆవురూ ఉద్యోగమూ కూడా
లిపెట్టి వెళ్లిపోయాడు.

"ఏవండీ! ఆగండి! నాకోసంకాదు! ము
పచ్చలారని పసికందు పల్లవికోసమైనా ఆగం
అదిపెరిగి పెద్దదై తనతండ్రెవరో తెలీకుం
తండ్రిలేకుండా పెరిగే దౌర్భాగ్యానికి గురి
కుండా చూడండి" అంటూ కాళ్లు పట్టుకుని
మిలాడింది.

"ఛీ! నీమొహం నాకు చూపించకు.
తండ్రిని నేనేనని ఏమిటి గ్యారంటీ? ఏంచెప్తావే!
నువ్వే చెప్పుకో! ఎప్పుడు చూసినా కళ్లనీళ్లూ
నువ్వూనూ! ఈకొంపలో కాలుపెట్టను ఇంక!
హాయిగా ఏడువ్!" అంటూ వెళ్లిపోయాడు.

అంతనీచంగా మాట్లాడిన అతణ్ణి తలుచు
కుంటే. అసహ్యంవేసింది. అతడు మాట్లాడిన
ప్రతి అక్షరం గుండెలో తూటాలా దూసుకుపో
యింది. పెళ్లి, కాపురం, పిల్లా అంతా ఒక కలలాగా
మిగిలిపోయింది. తలదాచుకోవడానికి తండ్రిక
ట్టిన యిల్లూ కాస్తోకూస్తో అతడు మిగిలిన ఆస్తీ
వున్నాయి. దాంతో గుట్టుగా బతుకుసాగిస్తోంది.

యౌవ్వనపు పొంగు ఉరకలువేస్తూ ఉద్రేక
పరుస్తూంటే. కమ్మని కలల్లో తేలిపోతూ అత
నివొళ్లో వొరిగిపోయి పండగచేసుకోవలసిన పడు
చుదనం రాత్రులు, ఎన్నిరాత్రులు కాళరాత్రిల్లా
కసిగాహసిస్తూ గడిచిపోయాయో తెలీదు.

అందం ఆకర్షణా తనపాలిటి శాపాల్లా మారి
ఎందరు దుర్యోధన, దుశ్శాశన, కీచకుల, రావ
ణాసురుల కనుసన్నల్లోపడి, తప్పించుకు తిర
గడానికి ఎన్నిబాధలు పడవలసివొచ్చిందో, ఆ
విషనాగుల బుసబుసల విషం తనకీ తనబిడ్డకీ
సోకకుండా ఎంతజాగర్త పడవలసివొచ్చిందో. ఆరో
జులు తలుచుకుంటే గుండె దడదడలాడింది.

కన్నవారు కన్నుమూయగా, కట్టుకున్న
వారు దూరంకాగా, అయినవాళ్లెవరూ అభిమానం
పంచకపోగా అడుగడుగునా అవమానపరుస్తూ,
నానాహింసాపెట్టి మతిపోగొట్టి రాబందువులవంటి
బంధువులను చూసి గజగజలాడిపోయింది తను.
మొదటిసారిగా ఆడదానిగా పుట్టినందుకు తనని
తాను ద్వేషించుకుంది. అయినా భారతనారిగా
పుట్టినందుకేమో! ఏదో తపన! ఏదో ఆశ! అత
నెప్పటికైనా తిరిగిరాకపోతాడా అని! మబ్బులు కరి
గిపోయాకా, వానచినుకులు ఆకాశాన్ని కడిగేశాకా,
చందమామ నిగనిగలాడుతూ అప్పుడే అభ్యం
గనస్నానం చేసొచ్చినవాడిలా కొత్త కాంతితో మెరి
సిపోయినట్టు, తను నమ్ముకున్నవాడూ భూమం
డలమంతా తిరిగి తిరిగి వేసారిపోయాక, యౌవ్వ
నపు పొంగు పూర్తిగా చల్లారేకనయినా, అతడు
కట్టిన తాళి గుర్తొచ్చి వెనక్కిరాకపోతాడా, తన
రక్తంపంచుకు పుట్టిన బిడ్డని చూడాలని తహ
తహలాడకపోతాడా? అని తననితాను ఉరడిం
చుకునేది. ఈ ఆలోచనలే భారతస్త్రీకి శాపా
లేమో? ఆమెకాళ్లకి శృంఖలాలేమో? అందుకనే
కళ్లల్లో వొత్తులు వేసుకుని, మండేగుండెలో మమ
తలు చిలికి ఎదురుచూసింది ఎన్నాళ్లో!!... ఎన్నేళ్లో!!



కానీ తనస్నేహితురాలు వసుధ భర్త, ఎం స్తామ్యుడుగా కనిపించే అతగాడు, తన భార్య స్నేహితురాలనైనా ఆలోచించకుండా,తనపై ర్షణ్ణానికి, అఘాయిత్యానికీ తలపడడం వ జాతిమీదే అసహ్యం కలిగేలా చేసింది తన వసుధ బాధపడుతుందని ఆవిషయం ఆమె చెప్పకుండా కడుపులో పెట్టుకున్నా, అతని ర క్రీడలు వసుధ చెవులనుతాకాయి,తెలివితేటల చదువూ, చక్కదనం అన్నిగల వసుధ తన వనేకోరి పెళ్లి చేసుకుంది. కోటిఊహలతో కా రంలో అడుగుపెట్టిన వసుధ కొద్దికాలంలోనే తె సుకుంది తనబావ తనకు మాత్రమే బావా భ కాదనీ, ఎందరికో అతడు కావలసినవాడూ వ చినవాడూ అని! ఖంగుతిన్న వసుధ కాళ్లావే పడింది. "ఏమండో! ఈ తిరుగుళ్లు మానండ అని! ఆమె మాటలు అతని మనస్సుకి తాకలేద ఆమెరోదన అతని చెవులకి సోకలేదు. విసి పోయిన వసుధ పెదవి విప్పలేదు. తిరిగి తిరి రోగాలు కొనితెచ్చుకున్న విదుర్ మంచం ట్టాడూ, మరణించాడు. అతడివల్ల వసుధకి మి లింది క్షణికోద్రేకంలో కలిగిన కౌశిక్, జీ తాంతం తీరని దుఃఖం మాత్రమే!


అతని శవాన్ని చూడ్డానికొచ్చినవారిం కనీసం అరడజనుమంది అతడితో సంబంధ పెట్టుకున్నవాళ్లే!అది వసుధకి తెలిసినా ముగ్గు బిడ్డలను పట్టుకుని తలబాధుకుంటూ వొచ్చి హుస్నేన్‌బీని చూసినప్పుడు, వసుధ గుండె వ క్కలు ముక్కలుగా చితికిపోయింది. అవమాన తోనూ బాధతోనూ కుమిలి కుమిలి ఏడ్చింది.బంధ వులు నవ్వుకున్నారు. ఇరుగుపొరుగులు చెవు కొరుక్కున్నారు. శూలాల్లాంటి వారి చూపుల్లోంచి, బాణాల్లాంటి వారి మాటల్లోంచి ఎలా బతికి బైట పడగలిగిందో చెప్పడం సాధ్యంగాదు. వసుధ పరి స్థితి కళ్లారా చూశాక కీర్తన మనసూ కసుడు కట్టుకుపోయింది. మగజాతి మీదేకాదు మగపు రుగుమీదా, అసలు 'మగ' అనే మాటమీదే పరమ అసహ్యం కలిగింది. దాంతో తనమీద తనకి ఎన లేని ప్రేమపుట్టుకొచ్చింది. ఆత్మవిశ్వాసం కలి గింది. ఆత్మాభిమానం పెరిగింది. ఈ ప్రపంచం లోవున్న సకల శాస్త్రాలూ చదివి, సర్వశక్తులూ పొంది తనకు తానే సాటిగా నిలవాలనుకుంది. తనబిడ్డని మహారాణిలా పెంచాలనుకుంది. ఇప్పుడు కీర్తన ఎమ్.ఏ.పి.హెచ్.డి. ఇన్ ఫిలాసఫీ! కూతురు పల్లవి ఐ.ఏ.ఎస్.

గతాన్ని మరిచి మనశ్శాంతితో హాయిగా బతు కుతున్న రెండు ప్రాణులు! కానీ అనుకోని విధంగా అనురాగ్ ఈనాడు తన కళ్లముందు ఇలా నిలి చేసరికి మనస్సు మేఘల్లా పరుగుతీసింది గతం లోకి!

"కీర్తనా! నీమోహం ఈజన్మలో చూడను అని వెళ్లిపోయాను కదూ? నిన్ను అవమానించినం దుకూ, నిన్ను మోసం చేసినందుకూ, దేముడు లాంటి మీన్నాన్నగారిని వంచించినందుకూ, నాకు తగినశాస్తే జరిగింది అన్నాడు.. నాకు... అనురాగ్

"నో...నాకేమీ చెప్పొద్దు. ఐ...డోంట్...వాంట్?? లిస న్..టూ...యువర్ స్టోరీస్..." అంది కీర్తన అత నికేసైనా చూడకుండా.

"నాకుతెలుసు నిన్ను క్షమించమని అడిగే హక్కు కూడా నాకులేదని. కీర్తనా... ఒక్కసారి మన మ్మాయిని చూపించు. కళ్లారా దాన్ని చూసి..." ఏదో చెప్పబోయాడు.




"తప్పకుండా చూడండి. ఏనాటికైనా మీరు తిరిగొచ్చి మమ్మల్ని చూసి ఆనందించాలనే ఇన్నాళ్లూ ఎదురుచూశాను! ఉండండి" వ్యంగ్యంగా అంటూ గబగబావెళ్లి ఫోనురిసీవర్ తీసి డయల్ చేసింది, డైరీలో నెంబరు చూసి.

అవతలినుంచి 'హల్లో' అన్న శబ్దంరాగానే, "నేను ...కీర్తనని! ప్రసేన్‌గారా? నమస్కారం మీరు అర్జంటుగా నేను చెప్పిన వాళ్లందరికీ శ్రమ నుకోక ఫోన్ చేసి వెంటనే ఇక్కడికి పార్టీకి రమ్మ నమని చెప్పండి. ఈరోజు నాకు చాలా సంతోషంగా వుంది. కారణం తరవాత మీకే తెలుస్తుంది. మీరు ఫోన్లు చేసిన వెంటనే వొస్తూ రెండు మంచిపూ లదండలు తీసుకని వొచ్చేయండి. తర్వాత మా పల్లవిని కూడా వెంటనే ఇంటికి రప్పించే ఏర్పా టుచేయండి. థాంక్యూ..." అంటూ ఫోన్ పెట్టేసి మోహానపట్టిన చెమటని రుమాలుతో అద్దుకుంది. అనురాగ్ కళ్లు ఆనందంతో మెరిశాయి. కీర్తన మొహం చూడలేక సిగ్గుతో కుంచించుకుపో యాడు. గుండెదడదడా వేగంగా కొట్టుకుంటూ వుంటే అరచేత్తో అదిమిపట్టుకున్నాడు.

"రండి...కూర్చోండి" అంది కీర్తన.ఆ పిలుపు అతని చెవులకి కీర్తనలాగే వినిపించింది. ఆ పలుకు తనకి ప్రాణం పోసినట్టనిపించింది. మెల్ల గావెళ్లి ప్రక్కనున్న సోఫాలో కూర్చున్నాడు. వంట మనిషిని పిలిచి కాఫీతెమ్మని చెప్పింది. "కీర్తన! అందరినీ ఎందుకుపిలిచావ్? నీతో ప్రశాంతంగా గడపాలని తహతహలాడిపోతున్నాను. జీవి తంలో ఆ ఘడియలకోసం ఎదురు చూసి చూసి పరితపించి పోతున్నాను. నాకు ఎవ్వరినీ చూడా లనిలేదు. కేవలం పూలదండలతో సహావొచ్చాడు కీర్తన ఫోన్ చేయించినవారిలో కొందరు కార్లల్లో దిగారు.

'ఏమిటి కీర్తనగారూ ఇంత హడావుడి" అడి గాడు ప్రసేన్.

అన్నురాగ్ ఒకరకమైన అనిర్వచనీయమైన సిగ్గుతో మరీ ముడుచుకుపోయాడు. కాఫీకప్పు చేతుల్లో కదిలిపోతోంది.

కీర్తన సమాధానం చెప్పేలాగా పల్లవి కంగా రుగా పరుగెత్తుకుంటూ వొచ్చింది. "ఏంటి మమ్మీ ఎందుకు అర్జంటుగా రమ్మన్నావు. కంగారుగా వొచ్చేను. ఏం జరిగిందీ?" అడిగింది.

విప్పారిన నేత్రాలతో అభినందనపూర్వ

కంగా సజల నయనాలతో పల్లవికేసి చూసి "మన బిడ్డా?" అడిగాడు నెమ్మదిగా, అనురాగ్ కీర్తన కళ్లల్లోకి చూస్తూ.

"నాబిడ్డ, పల్లవి. ఐ.ఏ.ఎస్. ఆఫీసరు" గర్వంగా కీర్తన! అంది. బై.ది.బై..నీకు అతనెవరో తెలుసా? ఎలా తెలుస్తుంది నాపిచ్చికానీ..."అంది పల్లవికేసి చూసి.

వెంటనే అనురాగ్ వైపు తిరిగి పోనీ...మీకో తెలుసా తనెవరో?...ఓ...నేను మరీ పిచ్చిదానిలా వున్నాను. ఎలా తెలుస్తుంది తండ్రికి, తండ్రి తనేనని అందుకే ఆమెను కన్నతల్లిగా 'నాబిడ్డ' అని పరిచయం చేస్తున్నాను, అంది అనురాగ్ వైపుచూస్తూ, ప్రతిమాటనీ నొక్కినొక్కిచెబుతూ, అందరూ కొయ్యబారిపోయినట్టు ఆమెవైపు చూస్తూండిపోయారు, చలనం లేనివారిలా.

'ప్రసేన్ దగ్గరవున్న రెండుపూలదండలనూ తీసుకుని ఒకటి అతని చేతికిచ్చింది" రెండోది తనుతీసుకుని అతనిమెళ్లోవేసి, తనమెడ వంచింది తనకి వెయ్యమన్నట్టుగా, చేత్తో సైగజేసి చూపిస్తూ:

ప్రసేన్‌కేమీ అర్థంకాక "ఏమిటిది కీర్తనగారూ?"అన్నాడు అమోయంగా. "ప్రసేన్ గారూ! మీరునన్ను పెళ్లిచేసుకుంటారా అని ఎన్నోసార్లు అడిగారు. "పెళ్లీడుకొచ్చిన కూతురుండగా నాకు పెళ్లేమిటని ఎన్నోసార్లు కొట్టిపారేశాను. కానీ ఈ రోజు సాక్షాత్తూ నాపతిదేవుడు, అగ్నిసాక్షిగా అందరి ముందూ తాళికట్టిన నాభర్త, బిడ్డని కనిపారేసి, ఆమెకి తండ్రినినేనేనవిఏమిటో నమ్మకం, తండ్రెవరిని అది పెద్దదై అడిగిననాడు ఏదో ఒకటి చెప్పు అని వంటమనిషితో వెళ్లిపోయిన ఘనుడు...ఎవరి చలవ వల్లనయితే ఇంత ఎదిగి నాచేయినందుకున్నాడో వారి కళ్ల ముందే నాజీవితాన్ని సర్వనాశనంచేసి నా మాతా పితల మృత్యువుకు కారకుడైన ఈ పెద్దమనిషి, నా ఇంట్లోనే నాకళ్ల ఎదుటఅడ్డమైనవాళ్లనీతీసుకొచ్చిఅనుభవించిన మగ మహారాజు, ఎంతబతిమాలినా, కన్నీళ్లతో కాళ్లు కడిగినా చలించక విదిలించుకుని ఒక వంటమనిషితో వెళ్లిపోయిన మహానుభావుడు. దీనంగా నా కాళ్ల ముందు జాలిచూపులు చూస్తూ నిలబడి వుండడంవల్ల, నాలో గుప్తంగా రగులుకున్న ప్రతీకారజ్వాల నన్ను వెఱ్ఱిదాన్నిచేస్తోంది. ప్రసేన్‌గారూ! నేను మిమ్మల్ని పెళ్లిచేసుకుంటాను. ఆనాడు నాకళ్లెదుట అతడు ఎవరితోనో కులుకుతూ వుంటే నామనసు ఎలాకుమిలిపోయిందో నేను ఎంత కుళ్లి కుళ్లి ఏడ్చానో, అలా ఈరోజు ఇతడు ఆబాధ అనుభవించాలి, కమ న్...నన్ను పెళ్లి చేసుకోండి" అంటూ అతడి చేతులు పట్టుకుని ఆ మాలను తనమెడలో వేయిం చుకుంది కీర్తన!

"కీర్తనగారూ! ఏమిటీ ఆవేశం"...ఆమె భుజాలు పట్టుకుని ఆమె కళ్లల్లోకి చూస్తూ అడి గాడు ప్రసేన్. ఆవేశంకాదు ప్రసేన్‌గారూ ఆనం దం! నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించి, వివాహి బిడ్డతల్లి, అయినాసరే పరిగ్రహించడానికి సిద్ధ పడి, పల్లవికి గార్డియన్‌గావుండి చదివిస్తూ, గైడ్ చేస్తూ, నేను పెళ్లిచేసుకోనంటే, మీరూ పెళ్లిచే సుకోకుండానే వుండిపోయి, మా బాగోగులు చూస్తూన్న మిమ్మల్ని ఒక మనసున్న మనిషిగా దేముడిగానే కాక, నా నాథుడిగా పొందుతూన్నం దుకు ఆనందం అంది. నిజానికి మగజాతిని ద్వేషించే నేను, మీ ప్రేమనీ, మీలో మంచితనాన్నీ చూశాక నా అభిప్రాయాల్ని మార్చుకున్నాను. ఈ రోజునుంచి మీరు పల్లవికి గార్డియన్ కాదు తండ్రి అంది. అనురాగ్ అవమానంతో వొణికి పోతున్నాడు. భారంగా ఒక్కొక్క అడుగు వీధి గుమ్మంవైపు వేశాడు.

మరికాలు కదలలేదు. అడుగు పడలేదు. ప్రసేన్ ఒక్క అంగలోవెళ్లి అతణ్ణి పట్టుకోబోయాడు! అప్పటికే ఎంతో దూరానికి, ఎవరికీ అందనంత దూరానికి వెళ్లిపోయాడు.

"నాన్నా"అంది అప్రయత్నంగా పల్లవి!

ఆ పిలుపుకి చలించాడేమో కళ్లు విప్పి చూశాడు. ఒక్కక్షణం! వెంటనే కళ్లు మూతలు పడిపోయాయి, మరెప్పుడూ తెలివిలేనంత గట్టిగా!

ఆగిపోయిన పాటలా నిశ్శబ్దంగా వుండిపోయింది కీర్తన. నిర్జీవంగా నిలిచిపోయింది! తెగిపోయిన మూడు ముళ్ల బంధం ఒకవైపూ, అప్పుడే పడ్డ అనుబంధపు ముడులు మరోవైపూ! తనని చూసిహేళన చేస్తూవుంటే గమ్యం తెలీక కర్తవ్యం బోధపడక, శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది, కీర్తన!

ఏ ముడి గొప్పదో పాలుపోక స్థాణువులా నిలిచిపోయింది. ఎమ్.ఏ.పి.హెచ్.డి. కీర్తన!

*

## హేమామాలిని ఆశయం



హేమామాలిని ఒకప్పుడు గొప్ప నర్తకి కావాలని కలలు కన్నది. అయితే ఈ రంగంలో ఈవిడ గొప్ప పేరు కూడా తెచ్చుకుంది.

అయితే "సప్నోంకా సౌదాగర్" చిత్రంలో ఈవిడకు అవకాశం దొరకడంతో చిత్రసీమలో అడుగుపెట్టింది. ఈ చిత్రంలో స్వప్న సుందరిగా అవతరించి ఎంతో పేరు తెచ్చుకుంది. అలా ఆవిడ దృష్టి చిత్ర సీమవైపుకే వెళ్లసాగింది. కాగా హేమా నాట్యాన్ని ఏమాత్రం మరువలేదు. ప్రతిరోజూ నాట్యం కోసం కొంత సమయాన్ని విధిగా కేటాయిస్తుంది. నాట్యం చేస్తుంది.

చిత్రసీమ నుండి రిటైర్ అయిన తరువాత తన జీవితాన్ని నాట్యానికే అంకితం చేయాలనుకుంటున్నది హేమా!

నాథ్.